

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



నిజామాబాద్

కామారెడ్డి

గురువారం 22 జనవరి 2026 8 పేజీలు



## మహిళలను

# కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### - రాష్ట్ర మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి దానసరి సీతక్క

### - పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్లు మంజూరు

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ముత్యాల సునీల్

**సూర్య,భీమ్‌గల్**

రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి దానసరి సీతక్క అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 50 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.అలాగే మండలంలోని మెండోరా నుండి నర్సాపూర్ గ్రామం వరకు 1.85 కోట్ల సి.ఆర్.ఆర్ నిధులతో నిర్మించనున్న బి.టి రోడ్డు పనులకు శంకుస్థాపనలు (మిగతా 2లో)

## వయో వృద్ధుల కోసం అందుబాటులో

# డే కేర్ సెంటర్

### - ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వయో వృద్ధుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో తొలి సారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణామ్ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా ఆయా జిల్లాలలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో వృద్ధుల కోసం నూతనంగా నెలకొల్పిన డేకేర్ సెంటర్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి బుధవారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో వృద్ధుల సంక్షేమం (మిగతా 2లో)





## ఇచ్చిన హామీలను

## నెరవేర్చిన ఘనత

# కాంగ్రెస్ ప్రభుత్వందే

### - రాష్ట్ర ప్రభుత్వ సలహదారులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య రెంజల్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యాలను, ఉచిత గ్యాస్ వంటి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు అందించడం (మిగతా 2లో)

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నాం.

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపల్‌లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో వార్డులు 49, బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 12 వార్డులు, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డులు, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 12 వార్డులలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కామారెడ్డి 152, ఎల్లారెడ్డి 24,(మిగతా 2లో)



# పద్మశాలీలతో 30 సంవత్సరాల బంధం

### - బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలోని పద్మశాలీ కులస్తుల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యవసాయ ముఖ్య సలహాదారుడు, బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పద్మ శాలీలతో తమ బంధం ఇప్పటిది కాదని గత 30 సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ముందుగా మార్కండేయ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. తాము ప్రతి సంవత్సరం మార్కండేయ జయంతి సందర్భంగా విచ్చేయడం జరుగుతుందని, తనకు మార్కండేయ జయంతికి రావడం అనేది మార్కండేయని ఆశీర్వాదం (మిగతా 2లో)



# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

చేశారు.పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన ప్రయాణాన్ని కల్పించి, పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల సహా యం చేసి ఆత్మ గౌరవంతో బతికేలా చేశారని అన్నారు. మహిళలంతా మహిళా సంఘాలను తిరిగి ఏర్పాటు చేసుకోవాలని. మహిళా సంఘాల్లోని సభ్యులకు పది లక్షల బీమా మరియు రెండు లక్షల ప్రమాద బీమా ప్రభుత్వం కల్పిస్తుందని, సున్నా వడ్డీతో రుణాలను అందిస్తుందని కోటి మంది మహిళలను కోటీ శ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి మహిళకు చీర ఇస్తామని తెలిపారు.అనంతరం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపు 200 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని అన్నారు.ఇదివరకే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు.పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,పట్టణ అభివృద్ధి కోసం దాదాపు 50 కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. పట్టణంలో సీసీ డ్రైనేజ్,రోడ్లు వేసి రూపురేఖలు మారుస్తామని అన్నారు.త్ నియోజకవర్గంలో గంజాయి సరఫరా, వినియోగం లేకుండా చేశామని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లెల లక్ష్మణ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి,పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల కోసం అందుబాటులో డే కేర్ సెంటర్

**(మొదటి పేజి తరువాయి)**

అత్యంత కీలకమని, వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, మానసిక ఆత్మస్థైర్యం పెంపొందించడం, గౌరవప్రదమైన జీవన విధానం కల్పించాలనే సదాశయంతో ప్రభుత్వం డే కేర్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. వార్ధక్య దశకు చేరుకున్న తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయకుండా వారి పట్ల ప్రేమ, ఆప్యాయతలతో వ్యవహరించాలని హితవు పలికారు. ఈ విషయమై ప్రభుత్వం కూడా సానుకూల దృక్ప థంతో పలు కీలక నిర్ణయాలను తీసుకుందని, తల్లిదండ్రుల ఆలనాపాలనను పట్టించుకోని ఉద్యోగుల జీతాల నుండి కొంత మొత్తాన్ని తల్లిదండ్రులకు చెల్లిస్తామని ఇటీవలే ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారని గుర్తు చేశారు. వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించే వైద్యులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, అవసరం మేరకు వారికి ఔషధాలు ప్రిస్క్రైబ్ చేయాలని హితవు పలికారు. కాగా, రెడ్?క్రాస్ సొసైటీ ద్వారా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రశంసిస్తూ, తన కోటా నిధుల నుండి రూ. 15 లక్షల నిధులు మంజూరు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, వృద్ధులకు మానసిక ఆనందం, సామాజిక అనుబంధం పంచుతూ, అవసరమైన సేవలు అందించడం కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని అన్నారు. ఒంటరితనంతో బాధపడే వృద్ధులకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటుతో రెడ్?క్రాస్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వృద్ధులకు నాణ్యతతో కూడిన బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్లు తాము వృద్ధాప్యంలోకి చేరుకున్నామనే ఆలోచనను విడనాడి, ఆత్మవిశ్వాసంతో, ఆహ్లాదక రంగా జీవనం గడపాలని ఉద్బోధించారు. డే కేర్ సెంటర్ పై అంతస్తులో ఉన్నందున వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ ను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. డే కేర్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, వయో వృద్ధులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డి.సి.సి.బి మాజీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ, రెడ్?క్రాస్ జిల్లా ఛైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, బోధన్ డివిజన్ ఛైర్మన్ బసవేశ్వర రావు, ఎం.సి మెంబెర్స్ సూర్య నారాయణ, శ్రీనివాసులు, వెంకట కృష్ణ, హన్మంత్ రావు, వినియోగదారుల ఫోరమ్ అధ్యక్షులు రాజేశ్వర్, సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు భూమన్న, దయానంద్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్ట్..

## - పక్కా ప్రణాళికతో 4 షట్టర్లలో దొంగతనాలు..... జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని ఇద్దరు సభ్యులను అరెస్ట్ చేసి వారి నుంచి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 8న నాలుగు షట్టర్లను లిఫ్ట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. దీంతో పట్టణ సీఐ, సిసియస్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బందితో టీంలుగా ఏర్పడి నేరస్తుల కదలికలు గమనించడానికి కామారెడ్డి, పరిసరప్రాంతాల సిసిటివి కెమెరాలను పరిశీలించి బుధవారం కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ వద్ద ఇద్దరు వ్యక్తులురాత్రి, తెల్లవారుజామున ఎవరు లేని సమయంలో.. నలుగురు ముఠా సభ్యులుగా ఏర్పడి వీరు ప్రధానంగా రాత్రి, తెల్లవారుజామున ఎవరు లేని సమయంలో మెయిన్ రోడ్ల పక్కన తాళం వేసిన షాపులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారు. ముందుగా దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ప్రాంతాన్ని రెక్కి




నిర్వహించి, ఒకరు లేదా ఇద్దరు కాపలా ఉండగా మిగిలినవారు మాస్కులు, గ్లోజులు ధరించి ఇనుప రాడ్లతో షట్టర్లను లేపి లోపలికి ప్రవేశిస్తారని తెలిపారు. లోపల ఉన్న క్యాష్ డ్రాయర్లు, కౌంటర్లలోని నగదును మాత్రమే వేగంగా దొంగిలించి బయటకు వచ్చి ముందుగా సిద్ధంగా ఉంచిన దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై పారిపోతున్నారని వివరించారు. వారి వాహనాలను గుర్తుపట్టకుండా ఉండేందుకు నెంబర్ ప్లేట్లు తొలగించడం, పారిపోతున్న సమయములో పోలీసుల కనిపిస్తే వాహనాన్ని వదిలేసి గల్లీలు, పొదల మధ్యగా పారిపోయి మరొక వాహనాన్ని దొంగిలించి పారిపోతున్నారన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నమన్నారు.పట్టుబడిన ఇద్దరు కూడా మైనర్... దొంగతనంలో వచ్చిన నగదును సమానంగా పంచుకుని వేర్వేరు ప్రాంతాలకు పారిపోతున్నారని చెప్పారు. మహారాష్ట్రకు చెందిన సోను పిరాజి పవార్, అనికేత్ జాదవ్లు పరారీలో ఉన్నారని, ప్రస్తుతం పట్టుబడిన ఇద్దరు కూడా మైనర్ లేనని చెప్పారు. కాగా ఈ నలుగురుపై కామారెడ్డి పట్టణంలో పలు కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసులో దొంగతనాలకు ఉపయోగించిన టీవీఎస్ రైడర్ ద్విచక్ర వాహనం. మరొక ద్విచక్ర వాహ నం, ఇనుప రాడ్లు, మాస్కులు, క్లౌజులు స్వాధీ నం చేసుకున్నామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ఛేదనలో, పరిశోదనలో చాకచక్యంగా వ్యవహరించిన, పట్టణ సీఐ నరహరి, సీసీయస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యస? బాల్ రెడ్డి, గాంధారి యస? ఆంజనేయులు, సిసియస్ యస? ఉస్మాన్, జె రవి, శ్రీనివాస్, గణపతి, రాజేందర్, లక్ష్మీకాంత్, కమలాకర్, రాజు నాయక్ కానిస్టేబుల్ లను ఎస్పీ అభినం దించారు. సమావేశంలో ఏఎస్పి చైతన్య రెడ్డి పట్టణ సిఐ నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే

**(మొదటి పేజి తరువాయి)**

జరుగుతుందని, గత ప్రభుత్వ హాయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వాపోయారు. గ్రామాలలో అభివృద్ధి చేసేందుకై సర్పంచ్లను ఎన్నుకోవడం జరిగిందని, సర్పంచులు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మంజూరైనటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్బిన్, రాష్ట్ర సలహాదారులు మానాల మోహన్ రెడ్డి, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కమలాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, సర్పంచులు గయాసోద్దీన్, తెలంగాణ శంకర్, లలిత, సుహాసిని, మాధవి, మల్లేష్, భానుచందర్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ శీను, బోధన్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ లు మానస రాకేష్ రెడ్డి, అఫ్జల్ ఖాన్, కుదుస్, మాజీ సర్పంచులు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నాం.

**(మొదటి పేజి తరువాయి)**

బాన్సువాడ 39, బిచ్కుంద 24 కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాలలో జజ కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే దీచీూ 163 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కామారెడ్డి , ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారులు /కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలతో 30 సంవత్సరాల బంధం

**(మొదటి పేజి తరువాయి)**



బలంగా ఉండటమే కారణమని, అదే ఆశీర్వాదంతో పద్మశాలీల ప్రేమ అభిమానంతో కలిసి అడుగులు వేస్తున్నాం కాబట్టి అనుకున్న సాధించగలుగుతున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం కడుతున్న భవనం పద్ధతి ప్రకారం అన్ని సదుపాయాలతో నిర్మించుకోవాలని ఆయన కుల పెద్దలకు సూచించారు. మార్కండే య జయంతి ఉత్సవాల్లో భాగంగా పద్మశాలి పట్టణ మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి మహిళలు కలశాలు తీసుకొని వచ్చి మార్కండేయ మందిరం నుండి పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి లింగాభిషేకం నిర్వహిం చిన అనంతరం ధ్వజారోహణ,నూతన వస్త్రా లంకరణ, అన్న పూజ, తీర్థ ప్రసాద వితరణ, పంచామృత అభిషేకం, మార్కండేయ డోలారో హణ, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు మాజీ మున్సిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్,గూడ శ్రీనివాస్, గుండాల బాలకృష్ణ,జీవన్, నందల రామచందర్,లక్క శ్రీనివాస్, మహిళా సంఘం సభ్యులు అధ్యక్షురాలు ఏర్ల విజయలక్ష్మి, కార్యదర్శి బిజ్జి లత, ఉపాధ్యక్షురాలు సీమ, కోశాధికారి రేఖ తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

**- రవాణా శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పరిధిలోని చిన్న మల్లరెడ్డి, తాడ్వాయి మరియు దొంగ్లీ ప్రాంతాల్లో ఉన్న పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జడ్పీహెచ?స్ బాలికల పాఠశాల (చిన్న మల్లరెడ్డి), తాడ్వాయి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు మరియు దొంగ్లీ జడ్పీహెచ?స్ పాఠశాలలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శంకర్, స్నిగ్ధ, రఫీ, శ్రవణ్, ఉదయ్ మరియు మధుకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి



భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమైనదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

గ్రామంలో అర్హత ఉండి ఇండ్లు లేని పేద వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సింగరావు పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ముగ్గురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ అంజలి దేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ల సహకారంతో గ్రామానికి కావాల్సిన నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేద వారందరికీ ఇండ్లు నిర్మించాలనె మంచి లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది అని



ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ అంజలి దేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.. గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని ఆమె ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఆహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారు అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కురుమ మల్లు కొండ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్, వార్డు మెంబర్లు నాగ గౌడు, ఆర్ల శ్రావణి, నంగి సాయిలు, గ్రామ ముదిరాజ్ సంగం అధ్యక్షులు ఎం. మహేష్, ఉపాధ్యక్షులు సుబ్బురి బాగయ్య, శివకుమార్ కాంగ్రెస్ పార్టీ యువ అధ్యక్షులు అభిషేక్ లతోపాటు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యం లోపం లేకుండా చూడాలి

**సూర్య రెంజల్**



గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి మరియు పారిశుద్ధ్యం సమస్యలు లేకుండా చూడాలని సర్పంచ్ షేక్ గయాసోద్దీన్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్య తలెత్తకుండా మరియు పారిశుద్ధ్యం లోపం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలను చేపట్టారు. డ్రైనేజీలు శుభ్రం చేసిన మట్టిని కూడా సుమారు 50 ట్రాక్టర్లకు పైగా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందని పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ నాగేష్, వార్డు సభ్యులు శ్రావణి, చంద్రకళ, అనిత, షేక్ ఫెరోజ్, పాజిల్ బేగ్, షేక్ ముఖిముద్దీన్, షేక్ దిల్షాన్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కరోబార్ సాజిద్ బేగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో బుధవారం మార్కండేయ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కండేయ మహర్షి సమాజానికి చేసిన సేవలు, ఆయన బోధించిన నైతిక విలువలు నేటి తరానికి మార్గదర్శకమని కష్టపడే తత్వం, ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన సందేశమని పద్మశాలి సమాజం విద్య, ఉపాధి, సామాజిక సేవల్లో మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల్లో భాగంగా చిన్నారులకు, యువతకు మార్కండేయ మహర్షి జీవితం . సమాజ ఐక్యతను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## మున్సిపాలిటీలు అన్ని కైవసం చేసుకుంటాం

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**సూర్య బాల్కొండ / మెండోరా**



బాల్కొండ నియోజకవర్గం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీత క్క పర్యటించారు మెండోరా మండ లం సావేల్ గ్రామం నుండి తడపా కల్ వరకు 2.15 కోట్ల తో చేపట్ట నున్న బిటి రోడ్డుకు రాష్ట్ర కార్పొరే షన్ చైర్మన్ అన్వేష్ రెడ్డీ, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ కుమాలతో లతో కలసి శంకు స్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో పనులు ఒక్కో క్కోటి అభివృద్ధి చేసుకుందామని గత సర్పంచ్ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించారని అదే విధంగా మున్సిపాలిటీ ఎన్ని కల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, రాబోయే పుష్కరాల వరకు వచ్చే భక్తులకు ఎటువ ంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల లను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు, బాసర నుండి భద్రా చలం వరకు అభివృద్ధి కి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డీ, అదనపు కలెక్టర్, ఆర్మూర్ సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఏంపిడిఓ, సర్పంచ్ శ్యామల ముత్యం, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ అశోక్ రాథోడ్ తనిఖీ చేశారు. బుధవారం రెంజల్ మండలంలోని మౌలాలి తాండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రైమరీ పాఠశాలను మరియు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని అన్నారు. అనం తరం విద్యార్థులతో కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తో కలిసి, చిన్నారులతో భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్, పంచాయతీ కార్యదర్శి రజిని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో కార్నివాల్ పోటీలు ముగింపు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**




ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో కార్నివాల్ పోటీలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన స్పోర్ట్ అధికారి మాట్లాడుతూ ఆటలు జీవితంలో భాగమని ఓడిన వారు పట్టుదలతో వచ్చే అటలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు. క్రీడల ముగింపు ప్రకటన ను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ రవి, జిల్లా యువజన క్రీడా అధికారి పవన్ , బిజెవైఎశీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్,పోచంపాడు పిఈటీ సంజీవ్ , ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, పిఈటి లు భార్గవి ,ఫసి ,గణేశ్, డైరెక్టర్లు యస్ నర్సయ్య, రాజేందర్, పి డి లు మధు మరియు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ హుండీ లెక్కింపు

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం దేవాదాయశాఖ సహాయ కమిషనర్ (నిజామాబాద్) పర్యవేక్షణలో హుండీలను తెరిచా రు. సుమారు మూడు నెలల కాలానికి సంబంధించిన 9 హుండీలను విప్పగా మొత్తం రూ.4,52,820 ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో నోట్ల రూపంలో రూ.4,00,990, నాణేల రూపంలో రూ.51,830 వచ్చినట్లు వివరించారు. హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం వినియోగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రామచంద్రం ఆలయ అర్చకులు జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ డైరెక్టర్లు లక్ష్మీరాజం దేవయ్య శంకర్ గౌడ్ అంజయ్య మరియు చుక్కాపూర్ గ్రామ మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## క్యాంటీన్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో క్యాంటీన్ నిర్వహణ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ గారు తెలియజేశారు. కళాశాల క్యాంటీన్ నిర్వహణ కోసం ఓపెన్ టెండర్ విధానం ఉంటుంది అని, దీని కాలపరిమితి రెండు సంవత్సరముల వరకు ఉంటుందని, ఆసక్తి గలవారు తమ టెండర్లను కళాశాలలో తేదీ 31 జనవరి 2026 సాయంత్రం ఐదు గంటల లోపు కళాశాలలో దాఖలు చేయాలని మిగతా వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించవచ్చునని ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ గారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండలం లోని పద్మశాలి సంఘం మూడు పంథాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సంఘంలో యజ్ఞం, పూజలు నిర్వహించడం, అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మూడు పంథాల అధ్యక్షులు రామకిషన్, లక్ష్మి రాజ్యం,చిల్క సుదర్శన్, లింగం ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థి ఎంపిక

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రియాంక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి అండర్ 14 విభాగంలో రగ్బీ పోటీలకు బాలికల విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సత్యం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు కమల మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో జనవరి 22 నుండి 24 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు.

# TGSRTC నిజామాబాద్లో ఘనంగా రక్తదాన శిబిరం

**సూర్య ఇందూర్**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఈ రోజు నిజామాబాద్ డిపో1 లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) నిజామాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. నిజామాబాద్-1 డిపో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు ఇలాంటి శిబిరాలు ప్రాణ దాతలుగా నిలుస్తాయని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యుల పర్యవేక్షణలో రక్తసేకరణ నిర్వహించగా, రక్తదాతలకు అవసరమైన వైద్య పరీక్షలు చేసి, స్వల్పాహారం అందజేశారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ నిర్వాహకులు, నిజామాబాద్ రీజియన్ మేనేజర్ టి. జ్యోష్న కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని TGSRTC అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ యస్. మధు సూదన్. నిజామాబాద్-1 డిపో మేనేజర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ "క్యాలెండర్ " ఆవిష్కరణ

## -అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా

**సూర్య కామారెడ్డి టౌన్**

దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ క్యాలెండర్ ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హైదరాబాదులోని తన కార్యాలయంలో నేడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను



పరిష్కరించడంలో తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ లింగయ్య యాదవ్, సలహాదారులు డాక్టర్ సూర్యం, రాజ్ కుమార్, ప్రతినిధులు ఇంతియాజ్, సంతోష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**





భక్త మార్కండేయ జయంతి వేడుకలను మండలంలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. బుధవారం భక్త మార్కండేయ జయంతి సందర్భంగా శివాలయాలలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు.నీలా లో శివాలయంలో భక్త మార్కండేయ చిత్రపటానికి సర్పంచ్ క్యాతం యోగేష్, దూపల్లి లో మార్కండేయ మందిరంలో సర్పంచ్ ధనురి నర్సవ్వ అబ్బయ్య, సాటాపూర్ లోని శివాలయంలో లచ్చవార్ సుహాసిని నితిన్ లు మార్కండేయ జయంతి పురస్కరించుకొని శివునికి అభిషేకాలు పూలమాలలు వేసి ఘనంగా కొల్చారు. నీలా మరియు దూపల్లి పద్మశాలి సంఘం సభ్యులు సర్పంచ్ లు క్యాతం యోగేష్, ధనురి నర్సవ్వ అబ్బయ్య కు మరియు పాలకవర్గ సభ్యులకు పూలమాల శాలవులతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ జయంతి వేడుకలో పద్మశాలి సంఘం సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం పై విచారణ

**సూర్య,బీర్కూర్**



గ్రామపంచాయతీలో గతంలో ఉన్నటువంటి సర్పంచ్ అంబయ్య గ్రామానికి మంజూరైనటువంటి నిధులు తన సొంత పనులకు వాడుకున్నాడని గ్రామ అభివృద్ధికి మంజూరైనటువంటి 44 లక్షల రూపాయలను దుర్వినియోగం చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చించొల్లి గ్రామస్తుడు కిషన్ కలెక్టర్ కు గత పది రోజుల క్రితం ఫిర్యాదు చేయడంతో బాన్స్ వాడ డిఎల్పిఓ ప్రసాద్ చించొల్లి గ్రామములో గతంలో ఉన్నటువంటి సర్పంచ్ అంబయ్య, పంచాయతీ కార్యదర్శి నవీన్ పై విచా రణ చేపట్టారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనిధి, ఎంపీఓ మెహబూబ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య-నవీపేట్**



నిజాలను నిర్భయంగా రాసి ఉమ్మడి రాష్ట్ర ప్రజల మనసులలో నిలిచింది సూర్య దినపత్రిక అని బుధవారం జన్నేపల్లి సర్పంచ్ గంగాధర్ అన్నారు. జన్నెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ వీరేందర్ రావు, కార్యదర్శి కవిత, సూర్య దినపత్రిక విలేఖరి అబ్బన్న తో కలిసి ఆయన సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ. నిజాలను నిర్భయంగా రాసి ఉమ్మడి రాష్ట్ర ప్రజల మనసులో నిలిచింది సూర్య దినపత్రికని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దిన పత్రిక కీలకపాత్ర పోషిస్తుందని తెలిపినారు. ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక అంకితభావంతో కృషి చేస్తుందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని నాణ్యమైన వార్తలను వ్రాస్తూ ప్రజల ఆదరభిమానాలు పొందాలని ఆకాంక్షించారు.

# గ్రామ సంఘాల బలోపేతానికి కృషి చేయాలి ఐకెపి ఎపిఎం ప్రసన్నా రాణి

**సూర్య నిజాంసాగర్**



గ్రామాలలో గ్రామ సంఘాల బలోపేతానికి గ్రామ సంఘాల అధ్యక్షులు కృషి చేయాలని ఐకెపి ఎపిఎం ప్రసన్నా రాణి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సంఘాల బలోపేతానికి గ్రామ సంఘాల అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా గ్రామ సంఘాల అధ్యక్షుల యొక్క విధులు, భాధ్యతలు, సంఘాల బలోపేతం గురించి, గ్రామాలలో గల సంఘాల లో లేని పేద మహిళ లు అందరిని సంఘాలలో చేర్పించ డం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం ల గురించి అవగాహన కలిపి ంచడం, కుటుంబ ఆర్థిక అభివృద్ధి కి అవసరం అయిన ఋణం అందించి, సక్రమంగా చెల్లింపులు చేసే విధంగా సభ్యులకు తెలియ జేయడం, సమావేశం ల నిర్వహణ, పుస్తకాలు రాయడం వంటి అంశాల పైన శిక్షణ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలలో చేరిన మహిళలు సంఘాల ద్వారా రుణాలు తీసుకొని సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ స్వశక్తిపై నిలబడవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు డి అనిత, సీనియర్ సిఆర్పిలు శ్రీలత, అనురాధ, మండల సీసీలు ఎమ్మెస్ అకౌంటెంట్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మార్కండేయ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలో ధ్వజరోహణం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో కలశయాత్ర ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో పద్మశాలి సంఘ మహిళలు, సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మార్కండేయ ఉత్సవాలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాజు రాణి, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తుమ్మ సత్యనారాయణ. బల్ల బాల్ లింగం, బత్తిని దేవేందర్,బత్తిని రాజేందర్, లక్ష్మణ్,మహేష్, లక్ష్మీపతి, కృష్ణయ్య,సురేష్, అంకం రాజు,వెంకటేష్, పద్మశాలి సంఘ మహిళా సభ్యులు, భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గోపాల్ పేటలో ఘనంగా మార్కండేయ జయంతి

**సూర్య , నాగిరెడ్డి పేట్**



పద్మశాలిల కులదైవం మార్కండేయ జయంతిని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గోపాల్ పెట్ పద్మశాలి సంఘం ప్రెస్సిడెంట్ తలకొక్కుల వినోద్ కుమాత, పద్మశాలి మండల జనరల్ సెక్రటరీ మంత్రి ఆంజనేయులు, గో పాల్ పెట్ వార్డ్ మెంబెర్ సామల మహేష్, తలకొక్కుల రాములు, అనిల్ కుమార్, నాగరాజు, కృష్ణంరాజు, దేవులపల్లి ప్రశాంత్, రమేష్,పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను ముమ్మరం చేయించిన సర్పంచ్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆరగొండ గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు సంగమేశ్వర్, భాస్కర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్ పాల్గొని ప్రతి వాడ వాడ తిరుగుతూ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలా చేస్తే రోగాల బారిన పడకుండా ఉంటామని సూచించారు. అలాగే నీటిని వృథా చేయకుండా ఉదయం పూట మోటార్లు పెట్టకూడదని గ్రామస్తులకు తెలియజేశారు.

# మార్కండేయ జయంతి

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రంలో బుధవారంనాడు అంగరంగ వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు జరిగాయి. మండల కేంద్రంలోని మార్కండేయ మందిరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.ఈ మేరకు బుధవారం నాడు ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ నిత్య పూజ , పుణ్యాహవచనం , అఖండ దీపారాధన , రుద్రాభిషేకం , విశేషపూజ , అలంకరణతో పాటు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

# బాసర పుణ్యక్షేత్రానికి కాలి నడకన తరలిన భక్తులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు గ్రామం ,బైరపూర్ గ్రామాల నుండి బాసర పుణ్యక్షేత్రానికి కాలి నడకన పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. వసంత పంచమిని పురస్కరించుకొని గత పది సంవత్సరాల నుండి బాసర పుణ్యక్షేత్రానికి కాలి నడకన వెళ్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూరు, బైరాపూర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని బుధవారం నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కామారెడ్డి తదితర జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు



చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలిస్తూ పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ టీంలను నియమిస్తున్నామని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు సుదర్శన్ రెడ్డి

**సూర్య బోధన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, స్థానిక శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మంగళవారం బోధన్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్?ను సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, వైద్యులతో కలిసి పునఃప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని కేంద్రాన్ని కింద బిల్డింగు మార్చడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డయాలసిస్



కేంద్రానికి అవసరమైన యంత్రాలు, సిబ్బంది సమకూర్చి సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, ఆరఎంఓ రహీం, వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతి నిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రూ.50 కోట్ల విలువైన అమ త్ 2.0 నీటి సరఫరా పనులు, యుఐడిఎఫ్ కింద రూ.18.70 కోట్ల విలువైన వర్ష జల డ్రైన్లు, రోడ్లు, కల్వర్ట్ నిర్మా ణానికి శంకుస్థాపన నిర్వహించారు. దీనితో శిథిలావస్థకు చేరిన పలు వాటర్ ట్యాంకుల పునర్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పథకం పట్టణాల్లో తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడిం ది. ప్రెస్ కాలనీ, శక్కర్ నగర్ రామ్ లీలా మైదాన్, పాత పట్టణం ప్రాంతాలను సందర్శించి, కొత్త నీటి ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికా రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది జనసేన

**- ఉమ్మడి నిజాంబాద్ జిల్లా పార్టీ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రానున్న మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా జనసేన పార్టీ బాన్సువాడ మున్సిపాలిటీలో పోటీ చేయను న్నది. జనసేనఅధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయ సిద్ధాంతాలను



ప్రజల్లో తీసుకెళ్లడంలోనూ, ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తూ, జనసేన పార్టీ బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది.బలం లేని చోట భవిష్యత్తు కోసం పని చేస్తుంది అన్ని,ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిప ల్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉమ్మడి నిజా మాబాద్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ అన్నారు బుధ వారం నాడుబాన్సువాడ నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల యువ కులు జనసేన పార్టీలో చేరారు యువకులకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ పార్టీ పండుగ కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం,ూాజ ఎవఎవతీ రవీందర్ చౌహాన్, పాలేరు నియోజక వర్గం,ూాజ ఎవఎవతీ అజయ్ కృష్ణ, మరియు బాన్సువాడ నియోజకవర్గ నాయకులు జంగం సాయికృష్ణ (పింటూ) జనసైనికులు గౌతమ్,మహేష్, మంగ్రామ్, మహేందర్, శివకుమార్, ఆకాష్, పరశురాం పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన

**-అడిషనల్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నీ మహి ళా సమైక్య భవనంలో బుధవారం వివిధ గ్రామాల గ్రామ సంఘాల పదా ది కారులకు శిక్షణ శిబిరాన్ని ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు వివిధ గ్రామాల మహిళా సమాఖ్య పదాధికారులకు , సీనియర్ సేర్ఫ్ సీఆర్పీలు శోభా రాణి, నాగశ్రీ లు శిక్షణ అందించారు ఈ శిక్షణలో వాళ్లు మాట్లాడుతూ సంస్థగత నిర్మాణం పై మహిళా సమాఖ్య కట్టు బాట్ల తో పాటు ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు వారు మాట్లాడుతూ విధులు, బాధ్యతలు ల గురించి వివరించారు 1.నిధుల సమీకరణ , వినియోగం 2సి ఐ ఎఫ్ యాజమాన్యం 3.ఆర్థిక వ్యావారంలో నియంత్రణ మహిళ సమాఖ్య, తోపా టు వివో. ల లొ ఆదాయం పెంచే మార్గాలపై పలు సూచనలు చేశా రు వివిధ అంశాలపై 2వ రోజు శిక్షణ కార్యక్రమాన్ని. జిల్లా అడిషనల్ డిఆర్డిఓ విజయ లక్ష్మీ పర్యవేక్షించారు . అనంతరం విజయలక్ష్మి మాట్లా డుతూ ఇబి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామ్ నారాయణ్ గౌడ్, వివిధ గ్రామ సంఘాల మహిళా పదాధికారిణులు తో పాటు మండల సమాఖ్య అకౌంటెంట్ మహేశ్, క్లస్టర్ సి సి లు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు

## బోధన్‌లో ప్రజాబాట కార్యక్రమం

**సూర్య బోధన్**

తెలంగాణ విద్యుత్ శాఖ బోధన్ టౌన్-1 జోన్ 1 రాకాసిపేటలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏడిఈ కే.నగేష్ కుమార్ పర్యవేక్షణలో అధికారులు వినియోగదారుల, రైతుల విద్యుత్ సమస్యలను పరిశీలించి, తక్షణ పరిష్కారాలు చేపట్టారు. భద్రతా సూచనలు,




ఎర్తింగ్, సర్క్యూట్ బ్రేకర్లు, ఐఎసఐ పరికరాల వినియోగం, విద్యుత్ ప్రమాద నివారణపై అవగాహన కల్పించగా, 1912 టోల్ ఫ్రీ ద్వారా సమస్యలు తెలియజేయమని సూచి ంచారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సంతోష్, ఫోర్ మెన్ పెంటయ్య చారి, నర్సింలు, లైన్ ఇన్స్పెక్టర్లు జనార్ధన్, రాజేంద్ర, రమేష్, లైన్ మాన్‌లు, అసిస్టెంట్ లైన్ మన్‌లు, రైతులు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో ఘనంగా మార్కండేయ జయంతి

**-భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డిలో మార్కండేయ జయంతి అంగరంగ వైభవంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు... బుధవారం రోజున మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మరియు పద్మశాలి యువత మహిళామనులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని దేవాలయ పూజారుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి సంఘ సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం మరియు అన్న ప్రసాదం స్వీకరించారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న సీతక్క

**సూర్యభీమ్‌గల్**

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అరైవ్... అలైవ్ కార్యక్ర మంలో జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి సీతక్క పాల్గొ న్నారు. బుధవారం పట్టణంలో సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి



పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సీతక్క ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ బైక్ నడిపించారు. మంత్రి సీతక్క బైక్ వెనుక కూర్చొని ర్యాలీ లో పాల్గొన్నారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి,సి.ఐ పొన్నం సత్యనారాయణ గౌడ్,ఎస్సై తిరుపతి, వివిధ మండలాల ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,యువకులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో తరలిస్తున్న అక్రమ ఇసుకను అరికట్టాలి

**సూర్యబీర్కూర్**

బీర్కూరు మంజీరా పరివాహక ప్రాంతం నుండి రాత్రి వేళల్లో ఇసుక దోపిడీదారులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని గ్రామ సర్పంచ్ అరిగె ధర్మతేజ ఆధ్వర్యం



లో గ్రామస్తులు తహసిల్దార్ సవాయిసింగ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ మంజీరా నది మిక్సింగ్ ప్లాంట్ వద్ద రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా డంపు చేసి లారీలలో రాత్రి వేళల్లో తరలిస్తున్నారని తెలిపారు. బీర్కూరు గ్రామ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోవడంతో పక్క గ్రామాల నుండి అధిక ధరకు ఇసుకను కొనుగోలు చేసి అప్పుల పాలవుతున్నారని బీర్కూరు గ్రామం నుండే ఇసుకను తరలిం చుకోవడానికి అనుమతులు ఇస్తే త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తయి తాయని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. స్పందించిన తహసిల్దార్ రెండు రోజులలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను మంజూరు చేయడానికి అనుమతి ఇస్తానని ఆయన తెలిపారు.ఆయన వెంట గ్రామస్తులు బసవరాజ్, పోగు పాండు, మేకల రాహుల్, బీరుగొండ, నవీన్, రాజు, గంగులు ఉన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి మండలంలోని షాబ్దీపూర్ గ్రామంలో మార్కండేయ జయంతి సందర్భంగా గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఊరేగింపుగా వెళ్లి మార్కండేయ జయంతి ఉత్సవాల్లో



భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాలు తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో చింతల లక్ష్మి నర్సింలు. గణేష్ , నవీన్, పెంటయ్య.ముత్యాయ.ఉపసర్పంచ్ నర్సింలు పద్మ శాలి సంగసబ్యులందరు మార్కండేయా ఊరే గుంపులో పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి

**-పద్మశాలి మహిళలు, యువతులు కలశాలతో ప్రధాన విధుల్లో ర్యాలీ నిర్వహించారు -హాజరైన ఎమ్మెల్యే మదన్మోహన్**

**సూర్య ఎల్లారెడ్డి,**

ఎల్లారెడ్డిలోని మార్కండేయ ఆలయంలో మార్కండేయ జయంతిని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, మార్కండేయుని పూజలు పాల్గొన్నారు, అనంతరం మహిళలు ఉదయాన్నే కుంకుమ రంగు చీరలతో, యువకులు తెలుపు రంగు దోవతి, ఏం లేదు ఇప్పుడు మనది పసుపు రంగుతో పట్కాలు చుట్టి, ర్యాలీలో మన దేవేందర్ ప్రధాన విధుల గుండా నీలకంఠేశ్వరాలయం వద్దకు ఆడుతూ పాడుతూ తలపై కలశాలు పెట్టుకుని కోలాటాలు ఆడుతూ శోభాయాత్రలో పాల్గొన్నారు. పట్టణంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయం వద్ద గణపతి పూజ, మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు, హోమం, పూర్ణాహుతి



కార్యక్రమం చేపట్టారు. అనంతరం పద్మశాలి భవనం నుంచి మార్కండేయ స్వామి చిత్రపటంతో పట్టణ కేంద్రంలోని డైలీ మార్కెట్, గాంధీ చౌక్, శివాలయం మీదుగా భారీ శోభాయాత్ర నిర్వహించారు.

**మహిళల కోలాటం**

శోభాయాత్రలో మహిళలు కోలాటం ఆడుతూ భక్తి భజనలు చేశారు. మహిళలు ఏకరూప దుస్తులతో భక్తి పాటలతో కోలాటాలు ఆడడం ఆకట్టుకుంది. అనంతరం ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. అనంతరం మార్కండేయ మందిరానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ , మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత రెడ్డి, కాలభైరవ స్వామి ట్రస్ట్ చైర్మన్ చింతల శంకర్ నేత, తో పాటు పద్మశాలి అధ్యక్షుడు విద్యా రవి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన కు శాలువాళ్ళతో సన్మానం చేశారు , అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ పద్మశాలి యువతకు, పద్మశాలి సంఘంకు అన్ని రకాలుగా సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విద్య రవి, ప్రతినిధులు, చెర్ల సోమేశ్వర్, షేర్ల శ్యాంసుందర్, ఆంజనేయులు, శేఖర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ , పద్మశాలి మహిళా అధ్యక్షురాలు నామ విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు సుజాత శ్రీనివాస్, అరుణ తో పాటు పద్మశాలి యువతులు, పాల్గొన్నారు.

## జంగమ సమాజ గురువులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**సూర్య బోధన్**

జుక్కల్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆరఎస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే వీరశైవ జంగమ సమాజ గురువులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. బిచ్కుందకి చెందిన శ్రీ సద్గురు బండయ్యప్ప స్వామి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 షఠస్థల బ్రహ్మ సద్గురు సోమలింగ శివాచార్య స్వామీజీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బోధన్‌లో జంగమ లింగాయత సమాజ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. స్వామీజీలు కేవలం ఒక వర్గానికి మాత్రమే కాకుండా సమాజమంతటికీ మార్గదర్శకులని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా భక్తులు



స్వామీజీల ఆశీస్సులు పొందుతారని, రాజకీయ నాయకులు కూడా ధర్మబోధ కోసం వారి వద్దకు వస్తారని వివరించారు.గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ భవన్‌లో వీరశైవ గురువులను ఆహ్వానించి పూజించారని గుర్తు చేశారు. అటువంటి సంప్రదాయాన్ని విస్మరించి స్వామీజీలపై వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. గతంలో స్వామీజీల వద్ద సలహాలు తీసుకున్న వ్యక్తే నేడు ఓటమి తర్వాత విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్వామీజీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై పార్టీ ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎంబీసీ అధ్యక్షులు పురాణే అజయ్ కుమార్, జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గణాచారి శివకుమార్, బోధన్ పట్టణ జంగమ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు నర్సింగ్ అప్ప, లక్ష్మణరావు పటేల్, పొడయ్య రాజేందర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## రేపే వసంత పంచమి
## శ్రీ మహా సరస్వతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**సూర్య కామారెడ్డి టౌన్.**

శ్రీసరస్వతీమహాక్షేత్రము ఇల్చీపూర్-అడ్లూరు , కామారెడ్డి లో బ్రహ్మశ్రీ అష్టకాలనరసింహరామశర్మ గురుదేవులదివ్యఆశీస్సులతో బ్రహ్మశ్రీ విద్యామనోహర్ శర్మ(అనంతసాగర్)గారిసౌజన్యంతో మరియు వేదపండితులుబ్రహ్మశ్రీగంగవరంఆంజనేయశర్మగారిఅనుగ్రహంతో జిల్లాలోనే నిలబడిఉన్న " "మహాసరస్వతి" గాఅవతీర్ణురాలైనఅమ్మవారి పుట్టినరోజు వసంతపంచమి తేదీ 23 జనవరి 2026 శుక్రవారంనాడు ప్రతిసంవత్సరంకంటే విశేష ఉత్సవముగానిర్వహించబడు వసంతపంచమి పూజా కార్యక్రమాల్లో ఉదయం 5 గంటలనుండి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నూతనవస్త్రాలతో దివ్యంగా అలంకరణ. 7గంటలకుమహామంగళ నీరాజనము, భక్తులుఉదయం5గంటలకుఅమ్మవారి అభిషేకంలో.... హారతిలోపాల్గొని,దర్శనం చేసుకొని, అనుగ్రహ ఆశీస్సులు పొందగలరు... వేద పండితులు తెలియజేశారు, అదేవిధంగా ఉదయము8గంటల నుండి అక్షరాభ్యాసములు మరియు అన్నప్రాశన కార్యక్రమాలు, రాత్రి 11 గంటల వరకు దర్శనము, అర్చన జరుపబడును. కావున భక్తులందరూ, పండుగ రోజు అమ్మవారిని తప్పక దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరు.అక్షరాభ్యాసమునకు కావలసిన సామాగ్రి తీసుకొనిరావలెను... ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నిర్మాణదాత విటల్ పటేల్ గారు తెలియజేశారు.

## జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



జిల్లా కేంద్రంలోని అర్సపల్లి లో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. 175 మంది విద్యార్థులకు గాను ఉదయం సెషన్ పరీక్షకు 173 మంది, మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 171 మంది హాజరయ్యారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? సరిపడా పోలీసు బందోబస్తు ఉందా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, జెనరేటర్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం అబ్జర్వర్ శ్రీకాంత్, సెంటర్ ఇంచార్జి జావీద్, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్, బేస్ లెవల్ రూఫ్ లెవల్ స్లాబ్ లెవెల్ పనుల పురోగతిపై బుధ



వారం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో నిజాంసాగర్, గాంధారి, బాన్సు వాడ, పెద్దకొడపగల్, పిట్లం మండలాలతో పాటు కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. మండలాలు, మున్సిపాలిటీల వారీగా మార్కవుట్, బి ఎల్ ఆర్ ఎల్ స్లాబ్ స్థాయిల్లో జరిగిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వానర మందపై విష ప్రయోగం

**- కోతులను కాపాడిన పశు వైద్య సిబ్బంది**

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 44వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన బుధవారం విష ప్రయోగం చేసిన కోతుల మందను గుర్తుతెలియని వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి అక్కడ వదిలేసి వెళ్లారు. విషయాన్ని స్థానిక సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి స్థానిక పశు వైద్య సిబ్బందికి సమాచారం అందించడంతో పశు వైద్యాధికారి డాక్టర్ అనిల్ రెడ్డి వెంటనే స్పందించి సిబ్బందిని పంపించడంతో సిబ్బంది అజీజ్ కొన ఊపిరి తో ఉన్న కోతులకు మందులు అందజేసి సుమారు 35 కోతులను రక్షిం చాడు. అప్పటికే 15 కోతులు మృతి చెందాయి. కాగా కోతులకు విష ప్ర యోగం చేసి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ శివారులో పడేయడం చర్చనీ యాంశంగా మారింది. సకాలంలో పశు వైద్య సిబ్బంది స్పందించడం తో పెద్ద సంఖ్యలో కోతుల ప్రాణాలు దక్కాయి. ఈ సందర్భంగా స్థానిక సర్ప ంచ్ మంజుల సంజీవరెడ్డిని, పశు వైద్య సిబ్బందిని గ్రామస్తులు, స్థానికులు అభినందించారు

## పిల్లల పోషక స్థితిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలి

**- జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ దివ్య రన్ వాల్కర్**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

పిల్లల పోషక స్థితిని మెరుగుపరచడంలో ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ దివ్య రన్ వాకర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డీఎంహెచ్ఓ డా. దివ్య రణ్‌వాల్కర్ అధ్యక్షతన సూపర్వైజ్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం ఎస్ ఎస్ ఎఫ్ పి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్లు, ఏఏఎం కేంద్రాల సిహెచలు, ఎం ఎల్ హెచ్ పి లు హాజరయ్యారు. ఈ శిక్షణను డా. ఖ్యాతి తివారి, న్యూట్రిషన్ స్పెషలిస్ట్, యూనిసెఫ్ హైదరాబాద్ కార్యాలయం, డా. సౌజన్యలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ పి అమలు విధానం, పర్యవేక్షణ, అలాగే పిల్లల పోషక స్థితిని మెరుగుపరచడంలో క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది పాత్రపై విస్తృతంగా చర్చ జరిగింది. కమ్యూనిటీ స్థాయిలో సప్లిమెంటరీ ఫీడింగ్ సేవలను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షణను బలోపేతం చేయడంపై పాల్గొన్నవారికి అవగాహన కల్పించారు.కార్యక్రమం చివరలో సందేహాల నివృత్తితో పాటు, జిల్లా వ్యాప్తంగా ఎస్ ఎస్ ఎఫ్ పి నిసమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలపై స్పష్టత ఇచ్చారు.

## వడ్డీ లేని రుణాలు పంపిణీ

**సూర్య,భీమ్‌గల్**




భీమ్‌గల్ మండలంలోని మెండోరా గ్రామంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దానసరి సీతక్క పంపిణీ చేశారు.దాదాపు నాలుగు కోట్ల 10 లక్షల రూపాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు ప్రమాద బీమా 10 లక్షల వరకు వర్తింపజేయడం జరుగుతుందని, లోన్ బీమా కూడా వర్తింపజేయడం జరుగుతుందని అన్నారు.అలాగే సంఘాలలో లేని వారిని మరియు 60 సంవత్సరాల పైబడిన వారిని కూడా సంఘాలలో చేర్పించడం జరుగుతుందని. 18 సంవత్సరాల లోపు ఉన్న వారిని కిషోర బాలికల సంఘంలో చేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్,సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి,స్థానిక సర్పంచ్ కుంట లక్ష్మీ రమేష్,ఏపీఎం ప్రమీల. సీనియర్ సీసీలు కుంట శ్రీనివాస్,పురస్తు నరేష్, గాదాల రఘుపతి, గంగాధర్, మహిళలు పాల్గొన్నారు.

# ఎ ఐ టి యు సి లో చేరికలు

**- సి పి ఐ జిల్లా కార్యదర్శి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఏఐటీయూసీ. సిపిఐ. కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్. ఎ ఐ టి యూ సి. అనుబంధ సంఘం.... లోకి బీడీ వర్కర్స్ యూనియన్ యూనియన్ సీనియర్ నాయకులు అనుముల గంగాధర్ . ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ లోకి చేరడం జరిగింది. ఆయనకు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్. దశరథ్ ఏఐటీయూసి లో చేర్చుకొన్నారు.ఈ చేరికకు తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహకార దర్శి. అయ్యవారు లక్ష్మణ్. తెలంగాణ రాష్ట్ర బీడీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు. ఆది రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంతంలో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని




అదేవిధంగా కార్మికులకు కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి బీడీ కంపెనీలు 1000 బీడీలకు 261. 98 పైసలు ఇవ్వాల్సి ఉండగా కేవలం దేశాయ్ వాణి సూపర్ వర్ది బీడీ కంపెనీలు కామారెడ్డి జిల్లాలో ప్రాంతంలో ఇష్ట రాజ్యాంగ కార్మికులకు 1000 బీడీలకు 250 ఇస్తున్నారని అదేవిధంగా ఒక కార్మికుల వద్ద కంపెనీ పేరుతో నెలకు 1000 బీడీలు తీసుకోవడం జరుగుతుందని కార్మికులను కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. కామారెడ్డిలో ఉన్న బీడీ కంపెనీలో మ్యాగీ. చాయ్ పత్తి లాంటి కార్మికులు ఖచ్చితంగా తీసుకోవాలని లేని ఎడల బీడీ కార్మికుల వద్ద నెలకు 1000 నుండి 1500 బీడీలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా బీడీ కంపెనీ యజమాన్యాలు కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలన్నారు. లేకుంటే కామారెడ్డి జిల్లాలో బీడీ కంపెనీల ముందు ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ లో చేరిన అనుముల గంగాధర్ కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యగారు లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆది రంగ రెడ్డి బీడీ కంపెనీలకు యాజమాన్యాలు ఇప్పటికైనా కార్మికుల శ్రమ దోపిడి ఆపాలని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేదొకటి

**-మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేది ఒకటని కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో బిఆర?స్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై మాట్లాడారు. కెసిఆర్ హయంలో పది సంవత్సరాలు కాలంలో తెలంగాణ రాష్ట్రం చాలా అభివృద్ధి చెందిందని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలోకి వచ్చాయని అదేవిధంగా జిల్లా కేంద్రాలు ఏర్పడ్డాయని, కొత్త కలెక్టరేట్ లు అందుబాటులోకి వచ్చి పరిపాలన సులభతరం అయిందని అన్నారు. ప్రస్తుత కామారెడ్డి ఎమ్మెల్యే కామారెడ్డి లోనిఏ గల్లీలో కూడా ఒక చిన్న పని




చేయించలేదని, కామారెడ్డిలో అతను ఇచ్చిన హామీలు ఏది ఒకటి కూడా నెరవేరలేదని అన్నారు. కామారెడ్డి పట్టణం వరదలతో అతలాకుతలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి కామారెడ్డికి ఒక్క పైసా అందించలేదని స్వయానా సీఎం వచ్చిన ఏమి ఒరగలేదని అన్నారు. చివరకు పెన్షన్లు కూడా ఇప్పటికి బిఆర?స్ ప్రభుత్వం ఇచ్చిన వే అమలవుతున్నాయని కొత్తగా రూపాయి కూడా పెంచింది లేదని, కాంగ్రెస్ చెప్పేది ఒకటి చేసేది ఒకటని కావున బిఆరస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని కావున కామారెడ్డి గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర?స్ జిల్లా అధ్యక్షులు ముజుబుద్దిన్, పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు గేరిగంటి లక్ష్మీనారాయణ ముదిరాజ్, కాసర్ల స్వామి, కృష్ణాజి రావు, కుంభాల రవి యాదవ్, అరికెల ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపి గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఆఫీజ్, బిఆరస్ యువజన అధ్యక్షుడు చెలిమెల భాను, పెద్దోళ్ల శశిధర్ రావు, బీఆర?స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందజేయాలి

**- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రతిరోజు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందజేయాలని ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బొల్లారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సెంటర్, నర్సరీ లను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాలలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం జప్తి జాన్కంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. గ్రామానికి మంజూరైన అంగన్వాడి కేంద్రం భవనం కొరకు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...గ్రామపంచాయతీలో



ఏర్పాటుచేసిన నర్సరీ, పల్లె ప్రకృతి వనం నిర్వహణ, మొక్కల సంరక్షణ, పరిశుభ్రత, మౌలిక వసతుల ఏర్పాట్లపై గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, హెల్త్ సెంటర్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేలా నిరంతరం సంరక్షణ చర్యలు చేపట్టాలని, గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పనులు చేపట్టాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో పల్లె ప్రకృతి వనాల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ,ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పని చేయాలని గ్రామ అధికారులకు సూచించారు.అలాగే అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని,ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామ హెల్త్ సెంటర్ సిబ్బంది చూసుకోవాలని సరిపడ మందులను అందుబాటులో ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు ప్రభు గౌడ్, వర్షిని, పంచాయతీ కార్యదర్శులు సంతోష్ కుమార్, శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఫర్వీ నా, హెల్త్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో కార్నివాల్ పోటీలు ముగింపు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో కార్నివాల్ పోటీలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన స్పోర్ట్ అధికారి మాట్లాడుతూ ఆటలు జీవితంలో భాగమని ఓడిన వారు పట్టుదలతో వచ్చే అటలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు.క్రీడల ముగింపు ప్రకటన ను చదివి వినిపించారు.

## రేపే “108” జంటలతో శ్రీ సత్యనారాయణ వ్రతం

**సూర్య కామారెడ్డి టౌన్.**

కామారెడ్డి పట్టణం విద్యానగర్లో శుక్రవారం రోజున “108” జంటలతో ఉదయం 8:30 నిమిషములకు అందరూ పాత సాయి బాబా దేవాలయం కు రాగలరు. వచ్చినవారు వచ్చినట్టు లక్కీ డ్రా లో తమ యొక్క నంబర్ తీసుకొని ఆ బాక్స్ లో మీకు ఇచ్చినటువంటి పీట,ఫోటో, పూజ సామాగ్రిలు అందులో ఉంచుకొనగలరు.9 : 00 గం “ లకు దేవాలయం ప్రాంగణం చుట్టూ శ్రీ సత్యనారాయణ స్వామి పల్లకి తో మంగళ వాయిద్యాలతో 108 జంటలు ప్రదక్షిణం చేసి తమకు కేటాయించిన బాక్స్ లలో వేచి ఉండగలరు మీ వద్దకు పండ్లు మరియు బాదం పాలు ఇవ్వబడుతుంది. తరువాత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మొదలవుతుంది వ్రతం తర్వాత అందరికీ భోజనం కలదు కావున ఈ కార్యక్రమంలో అన్నిటికీ మాకు సహకరించి మా యొక్క కార్యక్రమమును దిగ్విజయం చేయగలరు. వ్రతంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ సురేష్ రెడ్డి

**సూర్య కమ్మర్‌పల్లి**



మండలం కేంద్రంలోని చౌట్?పల్లిలో చెర్లపల్లి గడియారం లింగంగౌడ్ వారం రోజుల క్రితం మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను, ఉప్లూర్‌లో మాజీ సర్పంచ్ బద్దం రమేష్‌రెడ్డి తండ్రి మరణించగా, ఆయనను రాజ్యసభ ఎంపీ కేఆర్. సురేష్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఎంపీ వెంట సర్పంచ్ మెహబూబ్, నాయకులు గోపిడి లింగారెడ్డి, ఆరెల్లి నవీన్‌గౌడ్, మారు నర్సయ్య, కొమ్ముల రాజేశ్వర్, విఠల్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని కలిసిన వీడీసీ సభ్యులు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం గుంజీలి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపు గోపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే గ్రామ సర్పంచ్ గోపు గోపిని,ఉపసర్పంచ్ సుమన్ ను సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డినీ తమ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించిన ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటి కోసం ఈ కళాశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులతో కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా, అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# పలు పాఠశాలలలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

**- రవాణా శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పరిధిలోని చిన్న మల్లరెడ్డి, తాడ్వాయి మరియు డొంగ్లీ ప్రాంతాల్లో ఉన్న పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జడ్పీహెచ?స్ బాలికల పాఠశాల (చిన్న మల్లరెడ్డి), తాడ్వాయి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు మరియు డొంగ్లీ జడ్పీహెచ?స్ పాఠశాలలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శంకర్, స్నిగ్ధ, రఫీ, శ్రవణ్, ఉదయ్ మరియు మధుకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి



భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమైనదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు.రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

గ్రామంలో అర్హత ఉండి ఇండ్లు లేని పేద వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సింగరావు పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ముగ్గురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ అంజలి దేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ల సహకారంతో గ్రామానికి కావాల్సిన నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేద వారందరికీ ఇండ్లు నిర్మించాలనె మంచి లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది అని



ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ అంజలి దేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.. గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని ఆమె ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారు అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కురుమ మల్లు కొండ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్, వార్డు మెంబర్లు నాగ గౌడు, ఆల శ్రావణి, నంగి సాయిలు, గ్రామ ముదిరాజ్ సంగం అధ్యక్షులు ఎం. మహేష్, ఉపాధ్యక్షులు సుబ్బురి బాగయ్య, శివకుమార్ కాంగ్రెస్ పార్టీ యువ అధ్యక్షులు అభిషేక్ లతోపాటు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యం లోపం లేకుండా చూడాలి

**సూర్య రెంజల్**



గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి మరియు పారిశుద్ధ్యం సమస్యలు లేకుండా చూడాలని సర్పంచ్ షేక్ గయాసోద్దీన్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్య తలెత్తకుండా మరియు పారిశుద్ధ్యం లోపం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలను చేపట్టారు. డ్రైనేజీలు శుభ్రం చేసిన మట్టిని కూడా సుమారు 50 ట్రాక్టర్లకు పైగా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందని పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ నాగేష్, వార్డు సభ్యులు శ్రావణి, చంద్రకళ, అనిత, షేక్ ఫెరోజ్, పాజిల్ బేగ్, షేక్ ముఖిముద్దీన్, షేక్ దిల్షాన్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కరోబార్ సాజిద్ బేగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో బుధవారం మార్కండేయ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కండేయ మహర్షి సమాజానికి చేసిన సేవలు, ఆయన బోధించిన నైతిక విలువలు నేటి తరానికి మార్గదర్శకమని కష్టపడే తత్వం, ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన సందేశమని పద్మశాలి సమాజం విద్య, ఉపాధి, సామాజిక సేవల్లో మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.జయంతి వేడుకల్లో భాగంగా చిన్నారులకు, యువతకు మార్కండేయ మహర్షి జీవితం . సమాజ ఐక్యతను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## మున్సిపాలిటీలు అన్ని కైవసం చేసుకుంటాం

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**సూర్య బాల్కొండ / మెండోరా**



బాల్కొండ నియోజకవర్గం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీత క్క పర్యటించారు మెండోరా మండ లం సావేల్ గ్రామం నుండి తడపా కల్ వరకు 2.15 కోట్ల తో చేపట్ట నున్న బిటి రోడ్డుకు రాష్ట్ర కార్పొరే షన్ చైర్మన్ అన్వేష్ రెడ్డీ, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ కుమాలతో లతో కలసి శంకు స్థాపన చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో పనులు ఒక్కొ క్కోటి అభివృద్ధి చేసుకుందామని గత సర్పంచ్ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించారని అదే విధంగా మున్సిపాలిటీ ఎన్ని కల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, రాబోయే పుష్కరాల వరకు వచ్చే భక్తులకు ఎటువ ంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల లను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు, బాసర నుండి భద్రా చలం వరకు అభివృద్ధి కి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డీ, అదనపు కలెక్టర్, ఆర్మూర్ సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఏంపిడిఓ, సర్పంచ్ శ్యామల ముత్యం, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ అశోక్ రాథోడ్ తనిఖీ చేశారు. బుధవారం రెంజల్ మండలంలోని మౌలాలి తాండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రైమరీ పాఠశాలను మరియు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని అన్నారు. అనం తరం విద్యార్థులతో కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తో కలిసి, చిన్నారులతో భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్, పంచాయతీ కార్యదర్శి రజిని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## మహిళ సంఘాల నూతన భవనాలకు భూమి కేటాయిస్తానని హామీ

**- సర్పంచ్ కొత్తపల్లి హారిక**

**సూర్య కమ్మర్ పల్లి**

మండల కేంద్రంలో డ్వాక్రా మహిళా సంఘాలకు నూతన భవనాల కోసం భూమి కేటాయిస్తానని గ్రామ సర్పంచ్? కొత్తపల్లి హారిక, ఉప సర్పంచ్? కొత్తపల్లి అశోక్ హామీ ఇచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులు పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో సమాఖ్య భవనం ఒకటే ఉండటం వల్ల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పొదుపు, రుణాల చర్చలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంఘాలకు సరైన సమయం దొరకకపోవడం, సమావేశాలు నిర్వహించలేకపోవడం వల్ల మహిళల కార్యకలాపాలు అంతరాయం కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తూ కుటుంబాభివృద్ధికి తోడ్పడుతున్నారని, అలాంటి మహిళలకు కనీస వసతిగా ప్రత్యేక భవనలు అవసరమని వారు తెలిపారు. భూమి కేటాయించి నూతన మహిళా సంఘ భవనం నిర్మించాలని సర్పంచ్?, ఉప సర్పంచ్? లను కోరారు. సానుకూలంగా స్పందిస్తూ గ్రామ సమైక్య సంఘ సభ్యులకు నాలుగు నూతన గ్రామ సమైక్య బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కోసం స్థల సేకరణలో ఎమ్మార్వో ద్వారా మాట్లాడి స్థల కేటాయింపు జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. మన గ్రామ అభివృద్ధిలో మీ మహిళా సంఘాల సహకారం ఉండాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపి కిరణ్ కుమార్, సీసీ నవీన్ కుమార్, పీరియ నాయక్ అలేఖ్య, గంగా లలిత, వార్డు మెంబర్లు, అన్ని గ్రామ సంఘాల సభ్యులు,వివోఏలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం జి ఎన్ ఆర్ ఈజీ ఏ కింద పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి పై సమీక్ష జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం జి ఎనర్ ఈజీఏ కింద చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని వెంటనే సేకరించి, వారం లోగా వంద శాతం మార్కవుట్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కవుట్ పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలలో విద్యార్థులకు పరిశుభ్రమైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని, ఈ పనుల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల నాణ్యత, గడువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, తమ శాఖలకు సంబంధించిన పనుల పురోగతిని కలెక్టర్? కు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ల నిర్మాణ పురోగతి, వినియోగం, నిర్వహణ తదితర అంశాలపై వివరాలను అధికారుల నుంచి సేకరించారు. ఎక్కడైనా టాయిలెట్ల నిర్మాణం పూర్తికాని పాఠశాలలు ఉంటే వెంటనే చర్యలు తీసుకొని పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.విద్యార్థులకు పరిశుభ్రమైన , సౌకర్యవంతమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ సురేందర్, డి ఈ ఓ రాజు,డి ఈ లు,ఎ ఈ లు, ఈ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.
ఇళ్ల నిర్మాణ పనులు నిర్దేశిత లక్ష్యాల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆలస్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష లో పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డిపిఓ మురళీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.